

# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం । 2 । అక్టోబర్ । 2023 । పేజీలు : 9


## పిఆర్‌టియు సమావేశానికి హాజరైన మంత్రి




**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 01 మనం న్యూస్:** జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో ఆదివారం ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్(పిఆర్‌టియు) ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా సర్వసభ్య సమావేశానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ముఖ్య అథితిగా పాల్గోన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..... సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉందని, పిల్లల భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల కంటే ఎక్కువగా వీరి ప్రభావం ఉందని పేర్కోన్నారు. ఉపాధ్యాయులంతా ఐక్యంగా ఉండి ఒక సంఘంలా ఏర్పాటై తమకు ఉన్న సమస్యల సాధనకు కృషి చేయాలని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, ఆ సంఘం సభ్యులు కట్కూరి రవీందర్‌రెడ్డి, బొల్లి కొండ కోటయ్య, జ్యోతుల చంద్రశేఖర్, చింతరెడ్డి రామలింగారెడ్డి, జితేందర్‌రెడ్డి, వీరబాబు, మధుబాబు, లక్ష్మణ్‌రావు, వినోద్, రమేష్, నాగరాజు, తదతరులు పాల్గోన్నారు.

# బ్రాహ్మణుల కష్టాలను గుర్తించిన నేత కేసిఆర్

- ●ఆకలి దారిద్ర్యాన్ని లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- ●బిఆర్ఎస్ పాలనలో అన్ని రంగాల్లో తెలంగాణే నెం.1
- ●ఆధ్యాత్మికతను నిలబెట్టిన గొప్పతనం పురోహిత సమాజానిదే
- ●బ్రాహ్మణ నిర్మాణానికి భూమి ఇచ్చిన దాత డా. రామయ్యకు కృతజ్ఞతలు
- ●నూతన భవన ప్రారంభోత్సవ సభలో మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, జగదీష్‌రెడ్డిలు

**సూర్యాపేట అక్టోబర్ 01 మనం ప్రతినిధి:**

రాష్ట్రంలో బ్రాహ్మణుల కష్టాలను గుర్తించి వారి అభివృద్ధి కోసం అనేక సదుపాయాలను అందిస్తు వ స్తున్న ఏకైక ముఖ్య మంత్రి కేసిఆరేనని దేవాదయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని దురాజ్‌పల్లి పరిధిలో తన ఉదార స్వభావంతో బ్రహ్మణ అభివద్ధి కోసం ప్రముఖ వైద్యులు డా. రామయ్య తన స్వంత భూమిలో ఒక ఎకరాన్ని బ్రహ్మణ సదనం నిర్మాణం కోసం ఇవ్వడంతో, ప్రభుత్వం రూ. 2.50 కోట్లతో నిర్మించిన విప్రహిత బ్రహ్మణ సదనం భవనాన్ని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ...... తెలంగాణ రాష్ట్రంలో ఆలయాలకు పునర్వైభవం వచ్చిందని, అర్చక ఉద్యోగులకు అత్యుత్తమమైన జీవన భృతిని అందజేసి, వ్యవస్థను ఏర్పాటు చేసిన ఘనత కేసిఆర్‌కే దక్కుతుందని కొనియాడారు. రూ. 12 వందల కోట్లు నిధులను మంజురు చేసి యాదాద్రి దేవాస్థానాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దామని అన్నారు. బ్రహ్మణ పరిషత్‌కు రూ. 250 కోట్లతో ఏర్పాటు చేసి బ్రహ్మణ సమాజాన్ని అన్ని రంగాలలో మెరుగైన సేవలు అందించామని అన్నారు. అనంతరం మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ.... విదేశాలలో చదువుతున్న బ్రహ్మణుల పిల్లలకు రూ. 20 లక్షల చోప్పున ఆర్థికసాయం, అర్చకులకు రూ. 10వేలను జీవన భృతిని కల్పించిన ముఖ్యమంత్రి కేసిఆర్‌కు బ్రాహ్మణుల పట్ల ఎంత గొప్ప ప్రేమో దీనికి నిదర్శమని అన్నారు. దేశంలోనే తొలి బ్రహ్మణ సదనభవనాన్ని గోపన పల్లిలో నిర్మితమవగా, ఆ తర్వాతి స్థానం సూర్యాపేటకు దక్కుతుందని, బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాలలో బ్రహ్మణులకు ఏటువంటి సదనాలు లేవని పేర్కోన్నారు. 2014 ముందు రాష్ట్రంలో ఆకలి కేకలతో అల్లాడుతుండేదని, రాష్ట్రం ఏర్పాటు తర్వాత సిఎం కేసిఆర్ ఆకలి కేకలను పారద్రోలారని, దేశంలో 35 శాతం జనాభా ఒక పూట తిండికి పరిమితమై, మరోపూట పస్తులుంటున్న నేపథ్యంలో రాష్ట్రంలో కేసిఆర్ పాలనలో రెండుపూటల లభిస్తుందన్నారు. అభివృద్ధి చెందిన దేశాలలో తలసరి ఆధాయంతో పాటు, విద్యుత్ వినియోగంలో సైతం దేశంలోనే తెలంగాణ నెం. 1 అని పేర్కోన్నారు. ఒక్క రూపాయికోసమే ధర్నాలకు పాల్పడుతున్న నేటి సమాజంలో తోటి వారికి ఎంతో విలువైన భూమిని సదనానికి ఇవ్వడం నేటి సమాజంలో ప్రతి ఒక్కరికి ఆదర్శమన్నారు. అంతకు ముందు జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర



ఆలయాన్ని మంత్రులు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి పనులకు దేవాలయ పునరుద్ధరణ పనులకు రూ. 5 కోట్లను ప్రభుత్వం విడుదల చేయడం జరిగింది. ఈ నేపథ్యంలోనే మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి స్వంతంగా రూ. 40 లక్షలను అభివృద్ధి పనులకు ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, కలెక్టర్ ఎస్ వెంకట్రావ్, బ్రహ్మణ పరిషత్ చైర్మన్ కెవి రమణాచారి, ఆ సంఘం సభ్యులు వేణుగోపాలచారి, వైస్ చైర్మన్ నరసింహరావు, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

## డ్రా పద్ధతిలో 804 మంది లబ్ధిదారుల ఎంపికః మంత్రి




**సూర్యాపేట అక్టోబర్ 01 మనం ప్రతినిధి:**

రెండుపడకల గదుల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టామని, డ్రా పద్ధతిలో రెండో విడుతలో భాగంగా 804 మంది లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పేర్కోన్నారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారులను రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, కలెక్టర్ ఎస్ వెంకట్రావ్‌తో కలిసి చిన్నారులతో లాటరీలను తీయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..... లాట రీలో ఇళ్లు రాని వారు నిరశ చెందవద్దని, త్వరలోనే మిగిలిన వారికి అందిస్తామని హామి ఇచ్చారు. పట్టణానికి ఇప్పటి వరకు రూ. 14 వందల కోట్లు తెచ్చి ఎన్నో రంగాలలో అభివృద్ధి చేశామని, నెలకు వివిధ పెన్షన్స్ రూపంలో దాదాపు రూ. 3.70 కోట్లుఅందిస్తున్నామని, జిల్లాలో 3 వేల మందికి గృహలక్ష్మి పథకం అమలు చేశామని, పార్టీలకు అతీతంగా అభివృద్ధి జరుగుతుందని, పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిషోర్‌కూమార్, అధనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, గ్రంథాలయాల సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, ఆర్‌డీఓ వీరబ్రహ్మాచారి, డీఎస్పీ నాగభూషణం, తదితరులు పాల్గోన్నారు.

## ఓటు వజ్రాయుధంః కలెక్టర్



**సూర్యాపేట అక్టోబర్ 01 మనం ప్రతినిధి:** ఓటు ఎంతో విలువైనదని, అది ప్రజల చేతిలో వజ్రాయుధంలాంటిదని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అన్నారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గోన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... మంచి సమాజ నిర్మాణానికి ఓటు ఎంతో ఉపయోగ పడుతుందని, రాజకీయ నాయకులు పెట్టె ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా స్వతంత్రంగా ఎవరి నచ్చిన అభ్యర్థిని వారు ఎన్నుకునే స్వేచ్ఛ ఓటరు కు ఉందని పేర్కోన్నారు. ప్రతి ఒక్కరు తమతమ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని అన్నారు. జిల్లాలో మొత్తం 1201 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, వీటిల్లో వృద్ధులకు ర్యాంపులు, వీల్ చైర్‌లు వంటివి ఏర్పాటు చేశామన్నారు. తల్లిదండ్రుల వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టంపై ఓయో వృద్ధులు అందరు అవగాహన కలిగి ఉండాలన్నారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వయో వృద్ధులకు ప్రత్యేకంగా వైద్య సేవలను అందించనున్నారని, ఈ సేవలను వృద్ధులు వినియోగించుకోవాలని తెలిపారు. వృద్ధులకు వచ్చే సమస్యపై మెయింటినెన్స్ ట్రిబ్యునల్ ఆర్డీఓలు, జిల్లా అప్పిలేట్ ట్రిబ్యునల్ అధికారి కలెక్టర్ ద్వారా పరిష్కారం పొందవచ్చునని తెలియజేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందే వరకు జలసాధన ఉద్యమం చేపట్టి, అందరిని కాపాడిన బుచ్చర్ల సత్యనారాయణను డిస్ట్రిక్ట్ ఎలక్షన్ బ్రాండ్ అంబాసిడర్‌గా, డిస్ట్రిక్ట్ ఎలక్షన్ ఐకాన్‌గా నేషనల్ వాలీబాల్ ప్లేయర్ చండా సుధాకర్‌రెడ్డిలను నియమించినట్లు ప్రకటించారు. వయోవృద్ధులకు లాంగ్‌లైఫ్ ఇన్సురెన్స్ ఉండేలా చూడాలని ప్రభుత్వ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లాలని కలెక్టర్ వెంకట్రావ్‌ను ఎలక్షన్ బ్రాండ్ అంబాసిడర్ సత్యనారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో పిడి కిరణ్ కూమార్, డిఈఓ ఆశోక్, ఎంపిడిఓ శ్రీనివాస్, వయోవృద్ధుల అసోసియోషన్ అధ్యక్ష కార్యదర్శులు రామచంద్రరెడ్డి, విద్యాసాగర్, డిడబ్ల్యుఓ జ్యోతి పద్మా, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# ముత్యాలమ్మతల్లి ఆశీస్సులు మనందరిపై ఉండాలి

– ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

**హుజూర్‌నగర్,అక్టోబర్ 1,మనంన్యూస్:** పారిశుద్ధ్యంతోనే పట్టణ ప్రజలకు సంపూర్ణ ఆర్యోగం కలుగుతుందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని సందరయ్య నగర్‌లోని ముత్యాలమ్మ దేవస్థానంలో సతిసమేతంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేశారు. అనంతరం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛ భారత్ దివస్, ఇండియన్ స్వచ్ఛత లీగ్, సఫాయి మిత్ర సురక్ష షివిర్ కార్యక్రమంలో భాగంగా వేస్టలు రీ ఆర్ట్ కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పారిశుద్ధ్యనికి పెద్దపీట వేసిందన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో, నగరాల్లో చెత్త డంపింగ్ యార్డ్స్ ఏర్పాటు చేసి ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేసిందన్నారు. చెత్త సేకరణతో పాటు చెత్తను వినియోగించి సేంద్రియ ఎరువులు, ప్రత్యామ్నాయ ఉపయోగాలకు వినియోగిస్తున్నామన్నారు. పారిశుద్ధం పెరుగుదలకు మున్సిపల్ సిబ్బందితో పాటు పట్టణ ప్రజలు సహకరించాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పారిశుద్ధ్యాన్ని ప్రభుత్వం మెరుగుపరుస్తుందన్నారు. హుజూర్‌నగర్



మున్సిపాలిటీ పారిశుద్ధ్యంలో భాగంగా జిల్లాలో అగ్రస్థానంలో నిలిపేందుకు అధికారులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ డీగ్రీ కలేజీ ఆధ్వర్యంలో స్వచ్ఛ హీ సేవా ర్యాలీ

**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 01 మనం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ డీగ్రీ గురుకుల కళాశాల ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛ హీ సేవా లో భాగంగా ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ క్యాడెట్ విద్యార్థినిలు కళాశాల నుండి స్థానిక ట్యాంక్‌బండ్ వరకు భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సునీలా మాట్లాడుతూ..... ప్రతి ఒక్కరు బాధ్యతగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వారంలో ఒక్కరోజును ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రం చేసుకోవాలన్నారు. ట్యాంక్ బండ్ పరిసరప్రాంతాలను విద్యార్థినిలు శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది




వసీమ్, సురేష్, వేణు, శ్రీను, కాలేజీ సిబ్బంది నూతన్, మౌనిక, రమ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు పేటలో మంత్రి కేటిఆర్ పర్యటన

**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 01 మనం న్యూస్:** సూర్యాపేట జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు పురపాలక, పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామరావు నేడు పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఉదయం 11. 15 గం. దురాజ్‌పల్లిలోని పాత కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఐటి హబ్‌ను ప్రారంభించి అటు నుండి 11.45 గం. జమ్మిగడ్డలోని లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి పక్కన గల సివరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను, ఎఫ్ఎస్‌టిపి కి శంకుస్థాపన, నూతన మున్సిపల్ కాంప్లెక్స్ ను ప్రారంభించి, అనంతరం జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొనున్నారని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పేర్కొన్నారు.

# ఫోటో ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ

**తిరుమలగిరి అక్టోబర్ 01 మనం న్యూస్:** ఈనెల 6, 7, 8 తేదీలలో హైదారాబాద్ లో జరుగబోయే ఫోటో ఎక్స్పో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఫోటో, విడియోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు లాలు కోరారు. ఆదివారం మండలకేంద్రంలో కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... పెరుగుతున్న టెక్నాలజీతో పోటీపడుతూ ఫోటోగ్రఫర్లు కొత్తదనం నేర్చుకోవాలని, ఫోటో గ్రఫి అంటే చెరిగిపోని ఒక మధుర జ్ఞాపకమని, అటువంటి వృత్తిలో ఉంటున్న ప్రతి ఒక్కరు తమ వృత్తిని గౌరవించుకోవాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు వంగూరి యాదగిరి, కోశాధికారి లాలు, నాగేష్, వేణు, నరేష్, శ్యామ్, సాయి, రమేష్, శ్రీనివాస్, సుధీర్, భాస్కర్, గంగాధర్, పరుశరామ్, రమేష్, అజ్జు తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ వట్టె రేణుక బిఎస్‌పిలో చేరిక




**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 01 మనం న్యూస్:** సూర్యాపేట మున్సిపల్ 13వ వార్డు కౌన్సిలర్, డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యయాదవ్ సతిమణి వట్టె రేణుక ఆదివారం హైదారాబాద్‌లోని బహుజనసమాజ్ పార్టీ(బిఎస్‌పీ)లో, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కూమార ఆధ్వర్యంలో తన వందమంది అనుచరులతో కలిసి ప్రాథమిక సభ్యత్వాన్ని పొందారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్‌కూమార్ వట్టె రేణుకను పార్టీలోకి ఆహ్వానించి, పార్టీ కండువను కప్పారు. ఈ కార్యక్రమంలో వట్టె ఐలమ్మ, పేట బిసి సెల్ అధ్యక్షుడు కుంభం వెంకన్న, పెన్‌పహాడ్ బిసి సెల్ అధ్యక్షుడు ఆవుల అంజయ్య, వల్లాల సైదులు, చింతపండు జానయ్య, మహ్మద్ చాంద్‌పాషా, ఎంపిపి భూక్య కాంతమ్మ, ముక్కాల పద్మ, లింగయ్య, జానకిరాములు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలకు డెక్కన్ సిమెంట్స్ చేయూత




**పాలకీడు,అక్టోబర్1,మనంన్యూస్:** మండల పరిధిలోని భవానిపురం డెక్కన్ సిమెంట్స్ యాజమాన్యం సామాజిక బాధ్యతతో మరోకసారి సమీప గ్రామాలైన రావిపహడ్, మహంకాళిగూడెం,శూన్యపహడ్ గ్రామాల ప్రజల సౌకర్యార్థం గ్రామపంచాయితీలకు బాడీ ఫీజర్ బాక్స్‌లను అందించారు. ఈ సందర్భంగా సంస్థవైస్ ప్రెసిడెంట్ యన్. శ్రీనివాస్‌రాజు, సీజీఎం. నాగమల్లేశ్వర్‌రావులు మాట్లాడుతూ..... గ్రామాల్లోని పేద కుటుంబాలలో చనిపోయిన వారి పార్థీవ దేహాన్ని, దహనం, ఖననం చేసే ప్రక్రియ వరకు వారి కుటుంబాలకు చివరిచూపు చూసుకునే సదుపాయం బాడీ ఫీజర్‌లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నంబూరి కృష్ణరెడ్డి, శ్వేతవిజయ్, వుద్యానాయక్, సిబ్బంది, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను సత్కరించిన పూర్వ విద్యార్థులు



**తిరులమగిరి అక్టోబర్ 01 మనం న్యూస్:** మండల పరిధిలోని ఎస్ఎస్ఆర్ ఫంక్షన్ హాలులో 1984–85 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు నాటి చదువు నేర్పిన ఉపాధ్యాయులను ఆదివారం విద్యార్థులంతా కలిసి ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాటి స్మృతులను నెమరువేసుకుంటు ఎంతో ఆత్మీయంగా పలకరించుకుని, గురువులకు కృతజ్ఞాభివందనాలు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మందడి పద్మారెడ్డి, రామిరెడ్డి, ఎండి రహ్మాన్ అలీ, రామచంద్రయ్య, అంజయ్య, వెంకటనరసయ్య, విద్యార్థులు ఎట్టెం శ్రీను, యాదగిరి, మధుసుధన్‌రెడ్డి, మల్లేష్, సుభాష్‌రెడ్డి, సత్తయ్య, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే టిక్కెట్ భూపాల్ రెడ్డి కి ఇచ్చి బి.ఆర్.ఎస్ పార్టీ ని ఆగం చేయొద్దు

-భూపాల్ రెడ్డి ప్రజలకు దూరం ఐనడు.
-నల్లగొండ నియోజకవర్గ బిఫాం విషయంలో
- కేసీఆర్,కేటీఆర్,పునరాలోచన చేయాలి.
- నాకు టిక్కెట్ ఇస్తే ధర్మ బిక్షం చరిత్ర ను పునరావృతం చేస్తాను.
-టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్



**నల్గొండ -అక్టోబర్ 1( మనం ప్రతినిధి) :** నల్లగొండ నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఆగడాలు మితిమీరిపోయినాయని బిఆర్ఎస్ పార్టీ నుండి భూపాల్ రెడ్డికి టికెట్ ఇచ్చి పార్టీని ఆగం చేయొద్దని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్కే ఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజు యాదవ్ కెసిఆర్ కు కేటీఆర్ కు విజ్ఞప్తి చేశారు.స్థానిక నల్లగొండ జిల్లా కేంద్రంలోని పిల్లి రామరాజు క్యాంప్ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిల్లి రామరాజు అక్టోబర్ 2వ తారీకున ఐటీ శాఖ మంత్రివర్యులు కేటీఆర్ గారు,జిల్లా మంత్రి జగదీశ్వర్ రెడ్డి గారు నల్లగొండ జిల్లా కేంద్రానికి వస్తున్న సందర్భంలో పలు అంశాలను మీడియా ముందుకు తీసుకొచ్చారు.ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ ఐదేళ్ల కాలానికే భూపాల్ రెడ్డి హృదయం లో అహంకారం పెరిగిపోయిందని ,ప్రజల పట్ల నోటి దురుసు పెరిగిపోయిందని అన్నారు. అధికారం ఆవహించి అధికార పార్టీ నేతలనే చీదరించుకుంటున్న పరిస్థితి ఏర్పడ్డదన్నారు.నల్లగొండ పట్టణానికి వంధల కోట్ల నిధులు కేటాయించినా ఏ ఒక్క కౌన్సిలర్ కూడా చిన్న కాంట్రాక్టు ఇవ్వని దుస్థితి భూపాల్ రెడ్డి ది అన్నారు.సొంత పార్టీ కౌన్సిలర్లను పక్కనపెట్టి పక్క పార్టీ కౌన్సిలర్ల వార్డులకు నిధులు కేటాయిస్తున్నారన్నారు.ఎమ్మెల్యే మరియు మున్సిపల్ చైర్మన్ స్వంత పార్టీ కౌన్సిలర్ లను పక్కన బెట్టి ప్రతిపక్ష పార్టీ కి సంబంధించిన వారి సామాజిక వర్గానికి ప్ర ధాన కౌన్సిల ర్ళుతోను మిలాఖత్ ఐ నల్లగొండ సంక్షేమం లో,కాస్తో కూస్తో జరుగుతున్న అభివృద్ధి లో లో సొంత పార్టీ కౌన్సిలర్లకు భాగస్వామ్యం లేకుండా చేసారన్నారు.మరికొంతమంది రెవిన్యూ ఇతరత్రా అధికారులతోను కుమ్మక్కై రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ ,ఆయన అభివృద్ధి చెందుతూ, అధికార పార్టీ కౌన్సిలర్లకు పంగ నామాలు పెట్టినడో లేదో కేటీఆర్ గారు రిపోర్ట్ తెప్పించుకోవాలని విజ్ఞప్తిచేసారు.బారాస కు నియోజకవర్గంలో ఇద్దరు %ఓజ్ాఎ% లు ఉంటే ఇద్దరి ని నోటికి ఎంత వస్తే అంత వారిని దూషించడమే తప్ప ఏనాడు గౌరవించలేదన్నారు .నియోజకవర్గంలోని ఎంపీటీసీలను ,సర్పంచులను ,వార్డు మెంబర్లను ఏనాడు పట్టించుకోలేదు అన్నారు.పట్టించుకోకపోగా ఏదైనా పని కోసం వస్తే వారిని ఇష్టమొచ్చినట్లు తిట్టిన సంగతి గుర్తుచేసారు.న్యాయం అన్యాయం చూడకుండానే పోలీసులు కు చెప్పి అనేక మంది ని వేదింపులకు గురి చేసి,న్యాయం ఉన్నా కూడా లోపల వేసి తన్నమని పోలీసులకు చెపుతున్నా రన్నారు.పోలీసు వారికి ఇంట్రస్ట్ లేకున్నా బలవంతంగా మందలించి కేసులు పెట్టిస్తున్నాడన్నారు. కెసిఆర్ అభివృద్ధి చేస్తుంటే, భూపాల్ రెడ్డికి నియోజకవర్గంలో ఎంధుకు ఆదరణ తగ్గిపోతుందో కేటీఆర్ గారు ఆలోచన చేయాలన్నారు.రాష్ట్రంలో బా.రా.స అధికారంలో ఉంది కాబట్టి ఈ నియోజకవర్గ బారాస నాయకులు కూడా పైకి మాత్రమే భూపాల్ రెడ్డి మీద ప్రేమ ఒలకబోస్తున్నారన్నారు.భూపాల్ రెడ్డి మీద స్వంతపార్టీ వారికే లోలోపల తీవ్రమైన వ్యతిరేకత ఉన్న విషయాన్ని కేటీఆర్ గమనించాలన్నారు.ప్రజా క్షేత్రం లో ఉంటే ప్రజాధరణ ఎంధుకు కొల్పోయినడో కేటీఆర్ గారూ పునరాలోచన చేయాలన్నారు. భూపాల్ రెడ్డి మీద వ్యతిరేకత ఉన్న సంగతి జిల్లా మంత్రి జగదీశ్వర్ రెడ్డి గారికి తెలువనిది కాదన్నారు.

కేటీఆర్ వంధ సర్వేలు చేయించండి,భూపాల్ రెడ్డి ఏ కోషాన గెలువడు.మళ్లి సర్వే చేయించండి.

పునరాలోచన చేయండి.భూపాల్ రెడ్డి,పిల్లి రామరాజు మీద నల్లగొండ జిల్లా కేంద్రం మీడియా ను,జిల్లా ఉన్నతాధికారులను, ఇంటలిజెన్స్ విభాగాన్ని, మేధావుల మరియు మీకు నచ్చిన అందరు అభిప్రాయాలను తీసుకోండి.ప్రజలు నా వైపే ఉన్నారని రిపోర్ట్ వస్తది.అప్పుడే నాకు బీఫామ్ ఇవ్వండి అన్నారు.తాను టికెట్ అడగడంలో న్యాయం ఉందన్నారు. నేను ప్రజల హృదయాలలో ప్రేమను సంపాదించుకుంటే,భూపాల్ రెడ్డి ద్వేషాన్ని సంపాదించుకున్నాడు అన్నారు.

కేటీఆర్ గారు బి ఫాం ఇవ్వకున్నా ప్రజా ఆశీస్సులతో ప్రజా క్షేత్రం లో పోటిలో ఉంటాను అన్నారు.పిల్లి రామరాజు ధర్మ బిక్షం చరిత్ర ను వంధశాతం నల్లగొండ నియోజకవర్గంలో పునరావృతం చేస్తాడు అన్నారు.నల్లగొండ నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించడానికి సిద్దంగా ఉన్నారన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే పేదలకు భరోసా..!

- అభివృద్ధి సంక్షేమమే లక్ష్యం..!
- ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు



**మిర్యాలగూడ అక్టోబర్ 01 (మనం న్యూస్) :** బీఆర్ఎస్ ప్రభుత్వమే పేదలకు భరోసాగా నిలుస్తోందని మిర్యాలగూడ నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు అన్నారు. ఆదివారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం దొండవారిగూడెం గ్రామంలో సుమారు 180 మంది లబ్ది దారులకు ఇంటి స్థలాల పట్టాలను పంపిణీ చేసింద్రు. అదే విధంగా దామరచర్ల యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణంలో పట్టా భూములను కోల్పోయిన 680 మందికి హక్కు పత్రాలను అందజేసింద్రు. ఇర్కిగూడెంలో రూ. 20 లక్షలతో జీపీ బిల్డింగ్, తాళ్లవీరప్పగూడెంలో రూ. 26 లక్షలతో నిర్మాణం చేసిన అభివృద్ధి ఎ ౕ న ు ల న ు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లో పట్టా భూములను కోల్పోయిన రైతు ఫ్యామీలకు ఆయా రూల్స్ ప్రకారం లబ్ధిని చేకూర్చాలన్న లక్ష్యంతో వారికి హక్కు పత్రాలను అందజేసినట్లు చెప్పారు. గ్రామీణ పేదలకు ఇంటి స్థలం ఇచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, డీసీఎంఎస్ జిల్లా వైస్ ఛైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, ఎంపీపీలు నూకల సరళ హనుమంతరెడ్డి, ధీరావత్ నందిని రవితేజ,బాలాజీ నాయక్, వైస్ ఎంపీపీ అమరావతి సైదులు, ఏఎంసీ ఛైర్మన్ బైరం సంపత్, సర్పంచ్ అలకాని వెంకట రమణ, ఆర్డీవో బి. చెన్నయ్య తదితరులున్నారు.

## పరిసరాల పరిశుభ్రతను పాటించి రోగాల బారి నుండి ప్రజలను కాపాడాలి

- స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మన్



**చిట్యాల, అక్టోబర్ 01(మనం న్యూస్ ):** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమంలో భాగంగా చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, చిట్యాల మున్సిపల్ కమిషనర్ రామ్ దుర్గ రెడ్డి పాల్గొని చిట్యాల బస్టాండ్ పరిసర ప్రాంతంలో ఉన్న చెత్తను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శ్రమధానం చేస్తూ మన పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను చెత్తను తీసివేసి రోగాల బారిన ప్రజలు పడకుండా కాపాడాలని, గత సంవత్సరంలో చిట్యాల మున్సిపాలిటీ కీ అవార్డు వచ్చిందని మళ్లీ అవార్డు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దీక్ష విరమంపజేసినా మారం శ్రీనివాస్..




**దామరచర్ల, అక్టోబర్ 1 (మనం న్యూస్ ):** జిల్లా సాధన సమితి అధ్వర్యంలో చేపట్టిన జిల్లా సాధన రిలే నిరాహారాదీక్షలు మొదటి రోజు ఆదివారం మున్సిపల్ కాంప్లెక్స్ లో విద్యుత్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మారం శ్రీనివాస్ విరమింపజేశారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఏర్పాటుకు ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో దశరథ్ నాయక్, మాడగుల శ్రీనివాస్, జయరాజు, బోప్పని నగేష్,జోసెఫ్, హుష్య నాయక్, అంజయ్య, సైద తదితరులు పాల్గొన్నారు.

## పట్టా భూములు కోల్పోయిన వారికి హక్కు పత్రాల పంపిణి : భాస్కర్‌రావు



**దామరచర్ల, అక్టోబర్ 1 (మనం న్యూస్ ):**మిర్యాలగూడ నియోజకవర్గంలో యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణంలో భాగంగా పట్టా భూములను కోల్పోయిన వారికి శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు హక్కు పత్రాలను పంపిణీ చేశారు. ఆదివారం దామరచర్ల మండల కేంద్రంలోని లక్ష్మారెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో భాస్కర్ రావు మాట్లాడారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణం పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని అన్నారు.

అనంతరం 680 మందికి పట్టాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ బైరం బుచ్చయ్య, ఎంపీపీ నందిని రవితేజ, జడ్పీటీసీ అంగోతు లలిత హతిరాం, ఏఎంసీ వైస్ చైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి, ఆర్డీఓ చెన్నయ్య, వైస్ ఎంపీపీ కటికం సైదులు రెడ్డి, శాంతినగర్, తిమ్మాపురం, నర్సాపురం, తాళ్ళవీరప్పగూడెం, రాజగట్టు గ్రామాల సర్పంచ్ లు నానుకు ఈశ్వర్ నాయక్ , రామవత్ జ్యోతి, వేణుగోపాల్, బాల సుజాత శ్రీనివాస్ నాయుడు, గజ్జల వరలక్ష్మి లింగా రెడ్డి, ఎంపీటీసీ లు రాయికింది సైదులు, బాల లక్ష్మి సత్యనారాయణ, నల్లబద్ధి సైదయ్య, భాస్కర్ రెడ్డి, హేమా నాయక్, లావూరి లక్కిసింగ్ నాయక్, కోట్యా నాయక్, హనిమి రెడ్డి, నారాయణ, సైదా నాయక్, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**యాదగిరిగుట్ట, అక్టోబర్ 1 (మనం న్యూస్) :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యాదగిరిగుట్టలో 2005- 06 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం రోజున యాదగిరిగుట్ట లోని శ్రీ లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 18 ఏళ్ల తర్వాత అందరూ కలవడం చాలా ఆనందకరంగా ఉందని పూర్వ విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యాంసుందరి, షబిర బేగం,కళావతి రేవతి ఉపాధ్యాయులు పాల్గొన్నారు కనకాల నరసింహ, గుజ్జ నరేష్ జ్యోతి, నాగలక్ష్మి, అండాలు, రాజేశ్వరి పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల(2005-06) ఆత్మీయ సమ్మేళనం

**ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 1 (మనం న్యూస్)** :ఆత్మకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2005 -06 బ్యాచ్ పూర్వ విద్యార్థులు స్థానిక జే ఏ ఎస్ గార్డెన్ మరియు ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆ సమయంలో చదువుకున్న పూర్వ విద్యార్థులంతా ఒకేచోట చేరి ఆత్మీయ పలకరింపులతో యోగక్షేమాలు తెలుసుకుంటూ ఆనందంగా గడిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ సంతోషంగా గడిపారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేద్దామంటూ తోటి విద్యార్థులకు ఉపయోగపడతామంటూ తీర్మానాలు చేసుకున్నారు. పూర్వ విద్యార్థులంతా తమ వయసుని సైతం పక్కన పెట్టి వినోద కార్యక్రమాల్లో పాల్గొని గీతాలాపన చేస్తూ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ప్రధాన ఉపాధ్యాయులు నర్సింహా రెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సమావేశం చిన్ననాటి జ్ఞాపకాల మధుర క్షణాలను గుర్తు చేసే వేదిక అని, విద్యా అనేది ఉద్యోగం కోసం మాత్రమే కాదని విద్య అనేది చేసే వృత్తిలో నైపుణ్యంతో ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు అని సూచించారు. విద్యార్థులు తమ భావి తరాల వారికి వీలైనంత వరకు మొబైల్ ఫోన్కు అలవాటు పడకుండా చూసుకోవాలని, ఆటలు పాటలు చదువు ఉన్న పాఠశాలలో చదువు చెప్పించాలని కోరారు. అనంతరం విద్యార్థులు సమావేశానికి హాజరైన అతిథులు సర్పంచ్ ఉపాధ్యాయులను జ్ఞాపికలతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహాదేవ రెడ్డి, హన్మంత రెడ్డి, సత్తి రెడ్డి, సత్యనారాయణ, వీరయ్య, కరుణాకర్, విద్యార్థులు యాస కిరణ్, ఆరే వెంకన్న, ఎలగందుల మహేష్, ఏపూరి మహేష్, తవిటి నాగరాజు, కళ్యాణి, మహేశ్వరి, అనిత, సంతోష, రేణుక తదితరులు పాల్గొన్నారు.



# ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ను కలిసిన పచ్చిమట్ల

**వలిగొండ, అక్టోబర్ 1 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ ఆదివారం ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం శివరాజ్ గౌడ్ మాట్లాడుతూ మల్లికార్జున్ ఖర్గే కు భువనగిరి నియోజకవర్గంలో ఉన్న వాస్తవ పరిస్థితులను వారి దృష్టికి తీసుకెళ్లి, భువనగిరి నియోజకవర్గంలో అత్యధికంగా బీసీ ఓటర్లు ఉన్నారని కొండా లక్ష్మణ్ బాపూజీ తర్వాత నియోజకవర్గంలో బీసీలు ఎమ్మెల్యేగా గెలవలేదని ఈసారి నియోజకవర్గ ప్రజలు బీసీని ఎమ్మెల్యేగా గెలిపించుకుందాం అని కంకణ బద్ధులై ఉన్నారని మల్లికార్జున్ ఖర్గే కు తెలియజేశారు. ఆయన సానుకూలంగా స్పందించి బీసీలకు భువనగిరి నియోజకవర్గ టికెట్ ఇచ్చేందుకు కమిటీలో చర్చిస్తామని, ఎవరికి ఇంకా టికెట్ కన్ఫామ్ చేయలేదని ఖర్గే తెలిపినట్టు శివరాజ్ గౌడ్ తెలిపారు.



# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి : కుంభం

**వలిగొండ, అక్టోబర్ 1 (మనం న్యూస్):** మండలంలోని అన్ని గ్రామాల గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆదివారం కుంభం అనిల్ కుమార్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి పూలమాలలు, పార్టీ కండువాలతో శాలువాలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. అనంతరం ఆయన నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కంకణ బద్ధులై పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అదేవిధంగా రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి అధికారంలోకి వస్తుందని, ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఉన్న 12 అసెంబ్లీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుని పూర్వవైభవం తీసుకురావాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్య పరిచేలా ప్రతి కార్యకర్త పనిచేయాలని కోరారు. నేడు గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భువనగిరి కేంద్రంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి బైకు ర్యాలీలో నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని అయనకోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ రాజ్, మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, కంకలకిష్టయ్య, బోళ్ల శ్రీనివాస్, బత్తిని లింగయ్య, గరిసె రవి, బద్దం సంజీవరెడ్డి, కాసుల వెంకన్న, ఎండి ఖురుషీద్, ఉల్లిపే మల్లేశం, మారగోని నరసింహ, బొక్క బుచ్చిరెడ్డి, కొండూరు భాస్కర్, గుండాల సాయి, ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# 4వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు

## - రాష్ట్ర కార్యదర్శి మేడి రమేష్



**నల్గొండ- అక్టోబర్ 1 (మనం న్యూస్ ) :** నల్లగొండలోని స్ఫూర్తి భవన్లో తెలంగాణ రాష్ట్ర విద్యుత్తు ఎస్సి, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో టీ ఎస్ ఎస్ పి డి సి ఎల్ కాంపౌండ్ ఆఫీస్ వద్ద అక్టోబర్ 4వ తారీఖున జరప తలపెట్టిన రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమం నికి ఉమ్మడి నల్లగొండ జిల్లా సన్నాహక సమావేశం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర సెక్రటరీ జనరల్ మేడి రమేష్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా టు కేసు నెపంతో నిలిపివేసిన అందరికీ వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలని, ప్రమోషన్లలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు తలపెట్టిన అ న్యాయాన్ని వెంటనేవిరమించుకోవాలని, మెరిట్ కం సీనియారిటీని, క్యాచ్ అప్ రూలు వెంటనే తొలగించాలని, ఆర్టిజన్లను సంస్థ ఉద్యోగులుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ ఎస్ పి సి డి సి ఎల్ అధ్యక్షులు పురం ఆనంద్ బాబు, కార్యదర్శి బీచుపల్లి, రాష్ట్ర నాయకులు ఎం రవీందర్, కే రవీందర్, నల్గొండ జిల్లా కార్యదర్శి రాజు చిట్యాల తదితరులు పాల్గొన్నారు.

# నేడు నల్గొండ లో మంత్రులు కేటీర్, జగదీష్ రెడ్డి పర్యటిస్తారు

- **ఐ టీ హబ్ తో పాటు 913 కోట్ల అభివృద్ధి పనులను మంత్రులు ప్రారంభిస్తారు**
- **ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కూడా ప్రారంభిస్తారు**
- **విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి**



**నల్గొండ- అక్టోబర్ 1( మనం ప్రతినిధి ) :** నేను నల్గొండలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డిలు పర్యటించినట్లు ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం పట్టణంలోని అయన నివాసం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో నల్గొండ నియోజకవర్గ ము ఊహకందని విధంగా అభివృద్ధి జరిగింది అన్నారు. ముఖ్యంగా నల్గొండ పట్టణం అందంగా అభివృద్ధి జరిగింది అన్నారు నల్గొండ గడ్డపైన గులాబీ జెండా ఎగిరిన తర్వాతే అభివృద్ధి పరుగులు పెట్టింది అన్నారు. ఐ టీ హబ్ ,మెడికల్ కాలేజీ తెస్తా అని ప్రజలను మోసం చేసినది కోమటిరెడ్డి అని అన్నారు. కానీ నిను గెలిచిన తర్వాత నల్గొండ లో %ఊ% హబ్, మెడికల్ కాలేజీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, 24 గంటలు భగీరథ తాగు నీటి పైపు లైన్ లను అన్ని పూర్తి చేశాను. 36 కోట్లతో ఎన్జీ౯ కాలేజీ ని నిర్మిస్తున్నాం. 110 కోట్లతో మెడికల్ కాలేజీ భవనం నిర్మాణం చేస్తున్నాం అన్నారు..నల్గొండ నలు వైపులా రోడ్లను అభివృద్ధి చేస్తున్నాం.. రేపు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను కూడా ప్రారంభిస్తున్నము. 234 కోట్లతో ఉదయ సముద్రం, కేబుల్ బ్రిడ్జి, ఆలయాల అభివృద్ధి, కళాభారతి నిర్మాణం కు రేపు శంకుస్థాపన లు చేస్తున్నాం.ఐ టీ హబ్ ఏర్పాటు తో యువత ఆనందోత్సాహాలతో సంతోషంగా ఉన్నారు. గ్రామీణ యువతకు %ఊ% ఉద్యోగాలు వచ్చాయి...రేపు సాయంత్రం పట్టణంలో ని %అస్త్ర% కాలేజీ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన నల్గొండ ప్రగతి నివేదన సభలో మంత్రులు జగదీష్ రెడ్డి లు పాల్గొంటారు.ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలి. నల్గొండ లో జరిగిన అభివృద్ధి ని చూసి నన్ను ఆశీర్వదించండి. అభివృద్ధి మాత్రమే నా ఎజెండా. అభివృద్ధి కొనసాగాలంటే నల్గొండ గడ్డపైన మరో సారి గులాబీ జెండా ఎగరేయాలి..కేసీఆర్ గారి నాయకత్వం లో నల్గొండ ను మరింత ముందుకు తీసుకుపోతామన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికై కృషి

## - ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

**బీబీనగర్: అక్టోబర్ 01,(మనం న్యూస్) :** నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని మక్తానంతారం, వెంకిర్యాల, పడమటి సోమారం, పల్లెగూడెం, రుద్రవెల్లి, రాఘవపురం, రహీంఖాన్ గూడెం, బ్రహ్మణపల్లి, చిన్నరావులపల్లి, యర్రబెటితండా, రామునిగుండ్లతండా, గొల్లగూడెం, రావిపహాడ్, రావిపహాడ్ తండా, మాధారం గ్రామాల్లో ఆదివారం ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఆదే విధంగా పూర్తి అయిన పనుల ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, జడ్పీటీసీ గోలి ప్రణీతాపింగల్ రెడ్డి, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు తదితర నాయకులు పాల్గొన్నారు.



# ఓపెన్ జిమ్ కొరకు నిధులు మంజూరు చేయించిన మున్సిపల్ చైర్మన్

**చిట్యాల, అక్టోబర్ 01(మనం న్యూస్ ):**

చిట్యాల అయ్యప్ప వాకింగ్ బ్యాచ్ వారు అడిగిన వెంటనే చిట్యాల పట్టణ కేంద్రంలో శివనేని గూడెం రోడ్డుకు అనుకొని "ఓపెన్ జిమ్" ఏర్పాటు కొరకు నిధులు కేటాయించిన మున్సిపల్ చైర్మన్" కోమటిరెడ్డి చిన్న వెంకట్రె రెడ్డి ని సహకరించిన కౌన్సిలర్ బెల్లి సత్తయ్య ని అయ్యప్ప వాకింగ్ బ్యాచ్ వారు సన్మానించినారు. పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపినారు.



# కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని కలిసిన వేముల వీరేశం



**చిట్యాల, అక్టోబర్ 01(మనం న్యూస్ ):** కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపైనర్ భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని వారి నివాసంలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల కాంగ్రెసు పార్టీ లో చేరిన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే కాబోయే ఎమ్మెల్యే వేముల వీరేశం కి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. నాకు నకిరేకల్, నల్గొండ రెండు కళ్లు. కొత్త పాత అని తేడా లేకుండా ప్రతిఒక్కరికి ప్రాధాన్యత ఇస్తాం. తెలంగాణ రాష్ట్రం అంత నకిరేకల్ వైపు చూస్తుంది. 50 వేల మెజారిటీ తో వీరేశం ని గెలిపించండి. ఈ వారంలో ఎలక్షన్ నోటిఫికేషన్ విడుదల అవుతున్న సందర్భంగా నేను నకిరేకల్ లో ప్రతి గ్రామంలో ప్రచారం చేస్తా. వీరేశం ఒక్క ఉద్యమకారుడు మనం అందరం కలిసికట్టుగా గెలిపించాలి. ఉద్దీపన ఫౌండేషన్ ద్వారా నకరెకల్ నియోజకవర్గంలో ప్రతి పాఠశాలలో తన సొంత ఖర్చులతో వాలంటీర్ టీచర్స్ లను ఏర్పాటుచేసి ఇంగ్లీష్ మీడియం లో బోధన చేయిస్తున్న వీరేశం, కరోనా టైం చేసిన సామాజిక సేవ, వంటి ఎన్నో సేవలు అందించారు.

**వేముల వీరేశం కామెంట్స్ :-**

వెంకట్ రెడ్డి నాయకత్వంలో వారి సూచనల మేరకే పని చేస్తా. మెదటి నుండి పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరిని కాపాడుకుంట. ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించారు. గొప్ప పోరాట స్ఫూర్తి ఉన్న నాయకుడు తో కలిసి నడుస్తునందుకు చాల సంతోషకరంగా ఉంది. ప్రతీ కార్యక్రమంలో ఎంపీ సూచనతోటే ముందుకు వెల్తా అన్ని తెలిపారు. వేముల వీరేశం తో ఆయన అభిమానులు అనుచరులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నివాసానికి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపాలిటీ నాయకులు, చిట్యాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య, మాజీ ఎంపిటిసి సభ్యులు ఎద్దుల పూరి కృష్ణ, ఎరుపుల పరమేష్, దిశపాక రాజేష్, నూతి సైదులు, శ్రీశైలం, కొసనం అశోక్, జిట్టా బిక్షం, మెట్టు మనోహర్, బెల్లం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగింది.

# పల్లె ప్రజలకు బీజేపీ పథకాలు కార్యక్రమంలో పాల్గొన్నా గోలి ప్రభాకర్



**నకిరేకల్, అక్టోబర్ 01,(మనం న్యూస్):** దేశ అభివృద్ధి కోసం నరేంద్ర మోదీ ప్రభుత్వం కృషి అభినందనీయం అని బీజేపీ ఎస్సీ మోర్చా నల్గొండ జిల్లా అధ్యక్షులు గోలి ప్రభాకర్ అన్నారు. ఆదివారం ఉదయం నకిరేకల్ మండలంలోని కడపర్తి గ్రామంలో "పల్లె ప్రజలకు బీజేపీ పథకాలు" అనే కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ... గత తొమ్మిదేళ్లుగా దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ నిరుపేద కుటుంబాలకు ఉపయోగపడే విధంగా కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. సుకన్య సమృద్ధి యోజన పథకం, ప్రధాన మంత్రి అవాస్ యోజన, జన దన్ యోజన, కిసాన్ సమ్మాన్ నిది వంటి పథకాలు అందరికి లబ్ది చేకూరుతున్నాయని చెప్పారు. మహిళా రిజర్వేషన్ వంటి బిల్లుల ద్వారా మహిళలకు ఎంతో మేలు జరిగింది అన్నారు. దశబ్దాలుగా ఎదురు చూస్తున్న మహిళా బిల్లు ఆమోదం మోదీ ప్రభుత్వం సాధించిన ఘనత అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రచార కార్యదర్శి బీపంగి జగజీవన్ రామ్, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు జిల్లా డాకయ్య ,ముడుసు బిక్షపతి ,తదితరులు పాల్గొన్నారు.

# త్రిపురారం మండలం కాంగ్రెస్ పార్టీ మండల యువజన కాంగ్రెస్స్ అధ్యక్షుడిగా పి బి రవి



**త్రిపురారం, అక్టోబర్ 01 మనం న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ మండల యువజన కాంగ్రెస్స్ అధ్యక్షుడిగా త్రిపురారం మండల కేంద్రానికి చెందిన పోతనబోయిన రవి యాదవ్ ని నియమించినట్లు మాజీ సియల్పి నేత కుందూరు జానారెడ్డి త్రిపురారం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. మండలం లో చేసిన సేవలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో కార్యకర్తలను సమీకరించి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. తన ని య ా వ ం కా ని కి సహకరించిన సియల్పి, అధ్యక్షుడు జానారెడ్డి, రాష్ట్ర యువజన నాయకుడు జై వీర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# స్వచ్ఛత హి సేవా కార్యక్రమానికి విశేష స్పందన

**- యాదగిరిగుట్ట మునిసిపాలిటీని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు సహకరిస్తున్నారు**

**- మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా హేమేందర్ గౌడ్**



**యాదగిరిగుట్ట , అక్టోబర్ 1 (మనం న్యూస్):** యాదగిరిగుట్టలో స్వచ్ఛతాహి కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా హేమెంధర్ గౌడ్ తెలిపారు. ఆదివారం యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలో జిల్లా కలెక్టర్ ఆదేశాలు, %ూజ% సుచనలమేరకు, యాదాద్రి మున్సిపల్ కేంద్రంలో స్వచత హీ సేవ కార్యక్రమం లో భాగంగా అక్టోబర్ 1వ తేదీ న ఉదయం 10 గంటలకు ఏక్ తారిక్ ఏక్ గంట ఏక్ సాత్ కార్యక్రమాన్ని యదగిరి గుట్ట పట్టణంలో 5 చోట్ల నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ యాదాద్రి ని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా పునర్నిర్మానం చేశారని, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సూచనల మేరకు యాదగిరిగుట్టను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నం చేస్తున్నామని యాదగిరిగుట్టను స్వచ్ఛతగా ఉండేందుకు యాదగిరిగుట్ట మున్సిపల్ కృషి చేస్తుందని అన్నారు. స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా యదగిరిగుట్ట మెయిన్ రోడ్డు ఇరువైపులా, స్వామివారి పాదాల వద్ద,బస్ స్టాండ్ ఈరు ప్రక్కల, స్వచ్ఛత కార్యక్రమంలో మున్సిపల్ చైర్-పర్సన్ ఎరుకల సుధాహేమెందర్ గౌడ్ తో పాటు కౌన్సిలర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రజలకు పలు సూచనలు చేశారు మన పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చెత్తను రోడ్ల మీద, కాలనీల లో వేయకుండ మున్సిపాలిటీ చెత్త బండిలో మాత్రమే వేయాలని బస్ స్టాండు లో వివరించారు. మహిళలతో కలిసి శ్రమదానం చేసి బస్ స్టాండ్ పరిసరాలని శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బాలకృష్ణ ,%ాఅ% కిరణ్ బాబు గారు,జూనియర్ అసిస్టెంట్స్,%ా% లు. మున్సిపల్ మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది, వార్డ్ ఆఫీసర్స్, మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# కెసిఆర్ అంటే నమ్మకం

**- ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి గొంగిడి సునీత కే సాధ్యం**

**- బీఆర్ఎస్ పార్టీలో చేరికలు**

**- డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి**

**యాదగిరిగుట్ట, అక్టోబర్ 1 (మనం న్యూస్):** ముఖ్యమంత్రి కెసిఆర్ అంటేనే



ప్రజలకు నమ్మకమని కెసిఆర్ తోనే రాష్ట్రం అభివృద్ధి పదంలో ముందుకు వెళుతుందని, అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశం ఆదర్శంగా తీసుకుంటుందని డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్రెడ్డి అన్నారు. ఆదివారం గొంగిడి నిలయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 100 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలో కి ఆహ్వానించిన అనంతరం ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ పథకాలకు తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శం అని ముఖ్యమంత్రి కేసీఆర్ అంటేనే ప్రజలకు భరోసా అని అన్నారు. ఆలేరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ 50 వేల ఓట్ల మెజారిటీతో గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపు ఖాయం అని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తో పాటు మంత్రులు అధికారుల దగ్గరికి వెళ్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని అటు సంక్షేమ పథకాలు ఇటు అభివృద్ధిని చూసి కాంగ్రెస్ బిజెపిల నుండి దాదాపు ఇప్పటివరకు పదివేల మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారని ,ఆదివారం కొలనుపాక గ్రామానికి చెందిన 100 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు టిఆర్ఎస్ పార్టీలో చేరారని అన్నారు. టిఆర్ఎస్ పార్టీలో చేరిన వారు తేరాల నరసింహులు ,తేరాల సిద్ధులు తేరాల శ్రీను ఉప్పునూతల రాజు, తేరాల సోములు, వీరయ్య ,మల్లయ్య ,మహేష్, వెంకటేష్ ,సురేష్ ,కిరణ్, ఇస్తారి, శంకరయ్యులు చేరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు గంగుల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపైనర్ కోమటిరెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం

**నకిరేకల్, అకోబర్ 01.(మనం నూస్):** కాంగ్రెస్ పారీ సార్ క్యాంపెనర్



భువనగిరి పార్లమెంటు సభ్యులు పెద్దలు కోమటిరెడ్డి వెంకటరెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం. ఈ సందర్భంగా ఎంపీ కోమటిరెడ్డి మాట్లాడుతూ...ఇటీవల కాంగ్రెసు పార్టీ లో చేరిన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే, కాబోయే ఎమ్మెల్యే వేముల వీరేశనికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నాకు నకిరేకల్,నల్గొండ రెండు నియోజకవర్గాలు రెండు కళ్లు అని,కొత్త ,పాత అని తేడా లేకుండా,ప్రతి ఒక్కరికి ప్రాధాన్యతా ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తోడ్పడటం జరుగుతుంది. ఈ వారంలో ఎలక్షన్ నోటిఫికేషన్ విడుదల అవుతోంది కాబట్టి నేను నకిరేకల్ నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో ప్రచారం చేసి, మనం అందరం వీరేశాన్ని 50 వేల మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించుకోని,వందల కోట్లకు అమ్ముడు పోయిన వ్యక్తికి తగిన బుద్ధి చెప్పాలి అని అన్నారు. అనంతరం వేముల వీరేశం మాట్లాడుతూ... పెద్దలు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సూచన మేరకే నేను కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. వెంకట్ రెడ్డి నాయకత్వంలో వారి సూచనల మేరకే పని చేస్తాను అని,మెదటి నుండి పార్టీలో కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరిని కంటికి రెప్పల కాపాడుకుంటాను అని తెలిపారు. పోరాట సుర్ఫి ఉన్న నాయకుడుతో కలిసి నడుస్తునందుకు చాల సంతోషకరంగా ఉంది అని, ప్రతీ కార్యక్రమం కూడా ఎంపీ కోమటిరెడ్డి సూచన తోటే ముందుకు వెళ్తాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసి లు,సర్పంచులు, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పారుపల్లి గ్రామ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం :.బీర్ల ఐలయ్య

**– బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు**



**యాదగిరిగుట్ట, అక్టోబర్ 1 (మనం న్యూస్) :.** కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలకు ఆకర్షితులైన బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం నియోజకవర్గం రాజపేట మండలం పారుపల్లి గ్రామం నుండి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య సమక్షంలో బిఆరెస్ పార్టీ నుండి సుమారు 150మంది కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని సోనియా గాంధీ రాహుల్ గాంధీ 6 గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారని వీటికి ఆకర్షితులైన ఇతర పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఆలేరులో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు బిఆరెస్ మాజీ సర్పంచ్ గౌర బక్కయ్య,పాల సంఘం చైర్మన్ గౌర శ్రీశైలం తో పెద్దఎత్తున్న కాంగ్రెస్ లోకి చేరారు..కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో కడారు బాలయ్య,గౌర బాలరాజు,చీర భాస్కర్,గౌర శ్రీశైలం, జూకంటి రవి,జూకంటి బీరప్ప,పుప్పాల యాదయ్య,జూకంటి రవి,బుగ్గ స్వామి,జూకంటి సిద్దులు,జూకంటి చిన్న వీరయ్య జూకంటి చంద్రయ్య,మోటె సిద్దులు,బుర్రి మల్లయ్య,రావుల సిద్దిరాజు,జూకంటి కొమురయ్య,ఉప్పలయ్య,గౌర సత్తయ్య,కాలే భిక్షపతి,చిన్న మల్లయ్య,చీర నర్సయ్య,జూకంటి సత్తయ్య,జూకంటి బాలయ్య,గౌరవ సిద్దిరాములు,జూకంటి అయిలయ్య,ఎర్ర సిద్దయ్య,బుర్రి పర్వతాలు,చీర భాస్కర్,జూకంటి భరత్,బుగ్గ సిద్దులు ,రావుల బాలకిషన్,చిన్న మల్లయ్య,రావుల బాలయ్య,వల్లపు వెంకట నరసయ్య,రావుల గోపాల్,కడారు చంద్రయ్య,తదితరులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు,జిల్లా,రాష్ట్ర నాయకులు,ఎంపిటిసిలు సర్పంచులు,తదితరులు పాల్గొన్నారు. రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నమిల మహేందర్ గౌడ్,కిసాన్ సెల్ రాష్ట్ర నాయకులు బుడిగ పెంటయ్య,యూత్ అధ్యక్షుడు ఇంజ నరేష్,జిల్లా %ూజ జజుూా% ఉపాధ్యక్షులు భూపతి యాదగిరి,మాజీ వైస్ ఎంపీపీ రాపోలు గ్రామ శాఖ అధ్యక్షుడు మోటి బాల మల్లేశం ,గ్రామ శాఖ కార్యదర్శి గడ్డం కపిల్,%చీూఖ×% మండల అధ్యక్షులు శ్రీను,వార్డు మెంబర్ భాస్కర్,గ్రామ శాఖ ఉపాధ్యక్షులు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే టిక్కెట్ భూపాల్ రెడ్డి కి ఇచ్చి బి.ఆర్.ఎస్ పార్టీ ని ఆగం చేయొద్దు

- భూపాల్ రెడ్డి ప్రజలకు దూరం ఐనడు.
- నల్లగొండ నియోజకవర్గ బిఫాం విషయంలో కేసీఆర్,కేటీఆర్,పునరాలోచన చేయాలి.
- నాకు టిక్కెట్ ఇస్తే ధర్మ బిక్షం చరిత్ర ను పునరావృతం చేస్తాను.
- టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాద వ్



**నల్గొండ, అక్టోబర్ 1( మనం ప్రతినిధి) :** నల్లగొండ నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఆగడాలు మితిమీరిపోయినాయని బిఆర్ఎస్ పార్టీ నుండి భూపాల్ రెడ్డికి టికెట్ ఇచ్చి పార్టీని ఆగం చేయొద్దని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్కే ఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజు యాదవ్ కెసిఆర్ కు కేటీఆర్ కు విజ్ఞప్తి చేశారు.స్థానిక నల్లగొండ జిల్లా కేంద్రంలోని పిల్లి రామరాజు క్యాంప్ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిల్లి రామరాజు అక్టోబర్ 2వ తారీకున ఐటీ శాఖ మంత్రివర్యులు కేటీఆర్ గారు,జిల్లా మంత్రి జగదీశ్వర్ రెడ్డి గారు నల్లగొండ జిల్లా కేంద్రానికి వస్తున్న సందర్భంలో పలు అంశాలను మీడియా ముందుకు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ ఐదేళ్ల కాలానికే భూపాల్ రెడ్డి హృదయం లో అహంకారం పెరిగిపోయిందని,ప్రజల పట్ల నోటి దురుసు పెరిగిపోయిందని అన్నారు. అధికారం ఆవహించి అధికార పార్టీ నేతలనే చీదరించుకుంటున్న పరిస్థితి ఏర్పడ్డదన్నారు.నల్లగొండ పట్టణానికి వందల కోట్ల నిధులు కేటాయించినా ఏ ఒక్క కౌన్సిలర్ కూడా చిన్న కాంట్రాక్టు ఇవ్వని దుస్థితి భూపాల్ రెడ్డి ది అన్నారు.సొంత పార్టీ కౌన్సిలర్లను పక్కనపెట్టి పక్క పార్టీ కౌన్సిలర్ల వార్డులకు నిధులు కేటాయిస్తున్నారన్నారు.ఎమ్మెల్యే మరియు మున్సిపల్ చైర్మన్ స్వంత పార్టీ కౌన్సిలర్ లను పక్కన బెట్టి ప్రతిపక్ష పార్టీ కి సంబంధించిన వారి సామాజిక వర్గానికి ప్రధాన కౌన్సిలర్సుతోను మిలాఖత్ ఐ నల్లగొండ సంక్షేమం లో,కాస్తో కూస్తో జరుగుతున్న అభివృద్ధి లో సొంత పార్టీ కౌన్సిలర్లకు భాగస్వామ్యం లేకుండా చేసారన్నారు.మరికొంతమంది రెవిన్యూ ఇతరత్రా అధికారులతోను కుమ్మక్కై రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ ,ఆయన అభివృద్ధి చెందుతూ, అధికార పార్టీ కౌన్సిలర్లకు పంగ నామాలు పెట్టినడో లేదో కేటీఆర్ గారు రిపోర్ట్ తెప్పించుకోవాలని విజ్ఞప్తిచేసారు.బారాస కు నియోజకవర్గంలో ఇద్దరు %ఓజూఎ% లు ఉంటే ఇద్దరి ని నోటికి ఎంత వస్తే అంత వారిని దూషించడమే తప్ప ఏనాడు గౌరవించలేదన్నారు. నియోజకవర్గంలోని ఎంపీటీసీలను,సర్పంచులను,వార్డు మెంబర్లను ఏనాడు పట్టించుకోలేదు అన్నారు.పట్టించుకోకపోగా ఏదైనా పని కోసం వస్తే వారిని ఇష్టమొచ్చినట్లు తిట్టిన సంగతి గుర్తుచేసారు. న్యాయం అన్యాయం చూడకుండానే పోలీసులు కు చెప్పి అనేక మంది ని వేదింపులకు గురి చేసి,న్యాయం ఉన్నా కూడా లోపల వేసి తన్నమని పోలీసులకు చెపుతున్నారన్నారు.పోలీసు వారికి ఇంట్రస్ట్ లేకున్నా బలవంతంగా మందలించి కేసులు పెట్టిస్తున్నాడన్నారు కెసిఆర్ అభివృద్ధి చేస్తుంటే, భూపాల్ రెడ్డికి నియోజకవర్గంలో ఎందుకు ఆదరణ తగ్గిపోతుందో కేటీఆర్ గారు ఆలోచన చేయాలన్నారు.

రాష్ట్రంలో బా.రా.స అధికారంలో ఉంది కాబట్టి ఈ నియోజకవర్గ బారాస నాయకులు కూడా పైకి మాత్రమే భూపాల్ రెడ్డి మీద ప్రేమ ఒలకబోస్తున్నారన్నారు.భూపాల్ రెడ్డి మీద స్వంతపార్టీ వారికే లోలోపల తీవ్రమైన వ్యతిరేకత ఉన్న విషయాన్ని కేటీఆర్ గమనించాలన్నారు.ప్రజా క్షేత్రం లో ఉంటే ప్రజాదరణ ఎందుకు కోల్పోయినదో కేటీఆర్ గారూ పునరాలోచన చేయాలన్నారు. భూపాల్ రెడ్డి మీద వ్యతిరేకత ఉన్న సంగతి జిల్లా మంత్రి జగదీశ్వర్ రెడ్డి గారికి తెలువనిది కాదన్నారు.

కేటీఆర్ వంద సర్వేలు చేయించండి,భూపాల్ రెడ్డి ఏ కోణాన గెలువడు.మళ్లీ సర్వే చేయించండి. పునరాలోచన చేయండి.భూపాల్ రెడ్డి,పిల్లి రామరాజు మీద నల్లగొండ జిల్లా కేంద్రం మీడియా ను,జిల్లా ఉన్నతాధికారులను,ఇంటలిజెన్స్ విభాగాన్ని, మేధావుల మరియు మీకు నచ్చిన అందరు అభిప్రాయాలను తీసుకోండి.ప్రజలు నా వైపే ఉన్నారని రిపోర్ట్ వస్తది.అప్పుడే నాకు బీఫామ్ ఇవ్వండి అన్నారు.తాను టికెట్ అడగడంలో న్యాయం ఉందన్నారు. నేను ప్రజల హృదయాలలో ప్రేమను సంపాదించుకుంటే,భూపాల్ రెడ్డి ద్వేషాన్ని సంపాదించుకున్నాడు అన్నారు.

కేటీఆర్ గారు బి ఫాం ఇవ్వకున్నా ప్రజా ఆశీస్సులతో ప్రజా క్షేత్రం లో పోటీలో ఉంటాను అన్నారు.పిల్లి రామరాజు ధర్మ బిక్షం చరిత్ర ను వందశాతం నల్లగొండ నియోజకవర్గంలో పునరావృతం చేస్తాడు అన్నారు. నల్లగొండ నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించడానికి సిద్దంగా ఉన్నారన్నారు.

## ముత్యాలమ్మ తల్లిగుడి,నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు ఉపసర్పంచ్ మేకల శ్రీనివాస్ రెడ్డి.



**మునుగోడు అక్టోబర్ 01( మనం న్యూస్) :** మండల కేంద్రంలోని ఎలగల గూడెం గ్రామంలో మేకల నారాయణరెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ముత్యాలమ్మ తల్లి గుడి నిర్మాణానికి ఉపసర్పంచ్ మేకల శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేసి జెసిబి తో పనులు ప్రారంభించారు. వైస్ ఎంపీపీ అనంత వీణ లింగస్వామి గౌడ్ ఎంపీటీసీ నిధులనుండి చేపట్టిన మంచినీటి సరఫరా కోసం పైపులైన్ పనులు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండేలాగా ముత్యాలమ్మ తల్లి గుడి పనులు ప్రారంభించడం మంచినీటి వసతి కోసం నూతన పైపు లైన్ ప్రారంభించడం ఎంతో ముఖ్యమని అని అన్నారు. ఈ కార్యక్రమ ంలో బీఆర్ఎస్ నాయకులు దామ అంజయ్య, బైరు సురేష్, దామ కిరణ్, తీర్వార్ సాయి, గ్రామస్తులు పెద్దలు యువకులు పాల్గొన్నారు. హర్షం వ్యక్తం చేశారు.

## పాఠశాలలో శ్రమదానం



**గుండాల :** స్వచ్ఛతహి సేవ పక్షోత్సవాలలో భాగంగా ఆదివారం రోజున మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో అధికారులు ప్రజా ప్రతినిధులు శ్రమదానం చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్ మండల కో ఆప్షన్ నెంబర్ ఎండి షర్ఫుద్దీన్ సర్పంచ్ చంద వరలక్ష్మి ప్రకాష్ ఉప సర్పంచ్ దుర్గమ్మ ఎస్ఎంసి చైర్మన్ ఎండి అబ్బాస్ పంచాయతీ కార్యదర్శి రమేష్ అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం



**యాదగిరిగుట్ట, అక్టోబర్ 1 (మనం న్యూస్) :** యాదగిరిగుట్ట మండలంలోని రామాజీపేట, పెద్దకందుకూర్, యాదగిరిగుట్టకు వెళ్లే బిటి రోడ్డు నిర్మాణానికి 65 లక్షల రూపాయల నిధులు మంజూరి చేసిన ప్రభుత్వవిప్, ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి సునీతామహేందర్ రెడ్డి చిత్రపటానికి రామాజీపేట, పెద్దకందుకూర్ బి.ఆర్.ఎస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. అడిగిన వెంటనే నిధులు మంజూరి చేయించి, తక్షణమే రోడ్డులు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రామాజీపేట సర్పంచ్ మొగిలిపాక తిరుమల రమేష్, పెద్దకందుకూర్ ఉపసర్పంచ్ మచ్చ లక్ష్మీనారాయణ, గ్రామశాఖ అధ్యక్షులు సీసా రమేష్, మొగిలిపాక రామచందర్, నాయకులు మచ్చ ముత్యాలు, ఆరె స్వామి గౌడ్, వేముల సత్యనారాయణ, తొలుపునూరి సురేందర్, గుండ్లపల్లి నర్సింహులు, ముక్కు ఆనందం, సీసా నర్సింహులు, గుండ్లపల్లి సత్యానారాయణ, యూత్ నాయకులు లింగస్వామి, గుండ్లపల్లి రంజిత్, దర్శనం రాజు పాల్గొన్నారు.

## ఏక్ తారిఖ్ ఏక్ గంటే ఏక్ సాత్ కార్యక్రమము



**నాగార్జునసాగర్ అక్టోబర్ 1 మనం న్యూస్):** స్వచ్ఛత హి సేవ కార్యక్రమములో భాగముగా నందికొండ పురపాలక సంఘ పరిది లో ఏక్ తారిఖ్ ఏక్ గంటే ఏక్ సాత్ కార్యక్రమము మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ బీసీ గురుకుల కళాశాల మరియు పాఠశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్ యూనిట్ కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కళాశాల విద్యార్థులు నందికొండ మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాహిత్యంలో పద్యమైనా గద్యమైన పాటైనా లోతైన భావం ఉంటేనే ప్రజల్లో నిలిచిపోతుంది

## –తెలంగాణ సాహిత్య అకాడమీ పూర్వ కార్యదర్శి డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి

**మనం మోత్కూర్ :** సాహిత్యంలో పద్యమైనా గద్యమైన పాటైనా లోతైన భావం ఉంటేనే ప్రజల్లో నిలిచిపోతుందని తెలంగాణ సాహిత్య అకాడమీ పూర్వ కార్యదర్శి డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి అన్నారు. ఆదివారం మోత్కూరు లోని వై జె ఫంక్షన్ హాల్ లో జరిగిన కవి ఉపాధ్యాయుడు గుమిడెల్లి వెంకన్న పుస్తకం గుమిడెల్లి శతకం ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ఏ రచయిత అయినా సందర్భాన్ని అనుభవ పూర్వకంగా ఎదుర్కొని రాసిన విషయాలే పాఠకుని మనసులో నిలిచిపోతాయని అన్నారు. సాహిత్యం ఆధునిక రూపాన్ని సంతరించుకుందని వచనం, కథ, నాటకం, పద్యం, గేయం ఏదైనా కాలానుగుణంగా వచ్చే మార్పులను గుర్తిస్తూ సాహిత్య సృజన చేస్తేనే కవిగా రచయితగా ప్రజల మదిలో గుర్తుండిపోతారని కవి సమాజం కోసం తన మేధస్సు జ్ఞానాన్ని ధారపోసి అనుక్షణం ఆలోచిస్తూ కవిత్వ సృజన చేస్తాడని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న విశిష్ట అతిథి ప్రముఖ అవధాని అవుసల భాను ప్రకాష్ మాట్లాడుతూ పద్యం తెలుగు వారి ఆస్తి అని అన్నారు. ప్రాచీన కాలం నుండే పద్యాలూ గేయాలు గ్రామీణుల నాలుకలపై నాట్యం చేయడం అందరికీ తెలిసిందే అన్నారు. శతక కర్త గుమిడెల్లి వెంకన్న తన పద్యాలలో నీతి, లోకరీతిని ,నైతిక విలువలను అద్భుత రీతిలో ఆవిష్కరించారని కొనియాడారు. గురుభక్తిని ప్రదర్శించిన వెంకన్న సంస్కారం తన పద్యాలలో కనిపిస్తుందని అన్నారు. ప్రముఖ సినీ గేయ రచయిత అభినయ శ్రీనివాస్ మాట్లాడుతూ గుమ్మిడెల్లి వెంకన్న నిజాయితీ సంస్కారం తన అక్షరాల్లో ప్రదర్శించాడని అన్నారు. పద్య సాహిత్యం ఇంకా ఎన్ని తరాలైనా చెక్కుచెదరని ఈ సభ నిరూపించిందని పద్యంపై ఉన్న ప్రేమ ఇంత మందిని ఈ సభకు తీసుకురావడం అభినందనీయమని అన్నారు. ప్రజాభారతి అధ్యక్షుడు దేవినేని అరవిందరాయుడు అధ్యక్షతన జరిగినకార్యక్రమంలో ముందుగా సరస్వతీ దేవి చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ముఖ్యఅతిథి పుస్తకావిష్కరణ చేశారు.జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు డాక్టర్ పోరెడ్డి రంగయ్య పుస్తక సమీక్ష చేశారు .తొలి ప్రతిని పుస్తక సౌజన్యమూర్తి గాదె వెంకటేశ్వర్లుకి అందజేశారు. రచయిత పుస్తకాన్ని కీర్తిశేషులైన తన తల్లిదండ్రులకు అంకితం



ఇచ్చారు.మోత్కూరు కార్యక్రమంలో జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి బండారు జయశ్రీ వలిగొండ ఆత్మీయ భారతి అధ్యక్షులు వాకిటి రామ్ రెడ్డి, ఉప్పలపాడు గ్రామ సర్పంచ్ సరిత, ఎంపిటిసి సభ్యులు వెంకటేశ్వర్లు, రాంరెడ్డి, ప్రతాపరెడ్డి, ప్రజాభారతి సభ్యులు వారాల యాదగిరి,తొగిటి మనోహరా చారి, మొగుళ్లపల్లి సోమయ్య, సూరోజు భాస్కరా చారి, కాంబోజు మహేందర్, బోళ్ల హనుమంతు, తౌర్ర ఉప్పలయ్య, దర్శనం వెంకన్న, కోమటి మత్స్యగిరి, కట్ట రమేష్, బయ్యని రాజు, సజ్జనం మనోహర్, చేపూర్ అనిల్, మర్రి జయశ్రీ, మోత్కూరు సుజాత, రాజేశ్వరి, కూరెళ్ల యాకస్వామి, నీల యాకయ్య, బాబు చారి, పెన్షనర్ల సంఘం అధ్యక్ష కార్యదర్శులు బద్దం యాదిరెడ్డి ఆకవరం వల్లభాయ్, మర్రి ఆనందం, రచయిత బంధువులు ఆత్మీయులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెలను ఆరోగ్యవంతంగా మార్చేందుకు కృషి చేయాలి.. ఎంపీపీ పుట్టల సునీత

**వేములపల్లి అక్టోబర్ 1( మనం న్యూస్):** పల్లెలను ఆరోగ్యవంతంగా మార్చేందుకు ప్రతి ఒక్కరు తమ వంతుగా కృషి చేయాలని ఎంపీపీ పుట్టల సునీత అన్నారు. స్వచ్ఛతాహి కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయ ఆవరణంలోని పిచ్చి మొక్కలను తొలగించి ఆమె మాట్లాడారు.పల్లెల్లోని యువత తమవంతుగా గ్రామాల్లో శ్రమదానాన్ని నిర్వహిస్తూ పల్లెలను ఆరోగ్యవంతంగా ఉంచేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలోజడ్పిటిసి సభ్యురాలు ఇరుగు మంగమ్మ, సర్పంచి చిర్ర వంల్లయ్య యాదవ్, సీనియర్ అసిస్టెంట్ ఫాతిమా జహీరా,ఎంపీ ఓ సంగీత, కార్యదర్శి శ్రవణ్, ఈసీ మీ రాజుద్దీన్, వార్డు సభ్యుడు పుట్టల సందీప్, కృపయ్య,యాదగిరి ,రజిత,శశికళ,సైదులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# చండూరు ను స్వచ్ఛత పతనంగా తీర్చిదిద్దుతాం

**చండూరు, అక్టోబర్ 1 ( మనం న్యూస్ ) :** మున్సిపాలిటీని స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దటమే తమ లక్ష్యమని అందుకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న కోరారు. ఆదివారం ఇండియన్ స్వచ్ఛ లీగ్ 2.0, స్వచ్ఛత హి సేవ లో భాగంగా "ఏక్ తారిఖ్ ఏక్ గంట ఏక్ సత్" అనే కార్యక్రమం చైర్ పర్సన్" తోకల చంద్రకళవెంకన్న, మున్సిపల్ కమీషనర్ యం.డి. ఖాజా మొయిజుద్దీన్ అద్వర్యంలో చండూరు పురపాలక సంఘం పరిధిలో "ఇందిరాగాంధీ చౌక్" వద్ద రోడ్డు శుభ్రం చేసే కార్యక్రమము నిర్వహించారు.ఈ కార్యక్రమం లో కౌన్సిలర్స్ కోడి వెంకన్న గకొన్రెడ్డి యాదయ్య , చిలుకూరి రాధికశ్రీనివాస్ ,తోకల వెంకన్న , గుంటి వెంకటేశం , కార్యాలయ సిబ్బంది, వార్డ్ ఆఫీసర్స్, మెప్మా సిబ్బంది, వాటర్ సప్లై సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది, ఎలక్ట్రిషియన్స్, యువకులు పట్టణ ప్రజలందరూ పాల్గొన్నారు.




# నకిరేకల్ కార్పెంటర్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

**నకిరేకల్, అక్టోబర్ 01,(మనం న్యూస్):**నకిరేకల్ పట్టణంలోని స్థానిక బ్రహ్మంగారి ఆలయం వద్ద స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నకిరేకల్ కార్పెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సభ్యులు మాట్లాడుతూ... మన ఇంటి చుట్టు పక్కల పరిశుభ్రంగా ఉంచుకోవాలని ,చెత్త చెదారం బయట ఎక్కడ పడితే వేయకుండా డస్ట్ బిన్ లో మాత్రమే వేయాలని సూచించారు మరియు మనం తిన్న ఆహార పదార్ధములను మురికి కాలువలో పడేయకుండా చెత్తను తరలించే వాహనాల్లో మాత్రమే వేసి పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే మన ఆరోగ్యాలు బాగుంటయని పట్టణ ప్రజల్ని కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రమౌళి, నరసింహ చారి, ధనుంజయచారి, లక్ష్మయ్య, వెంకటాచారి, విశ్వజ్ఞాచారి, బ్రహ్మాచారి, సైదాచారి, రవీంద్ర చారి, సతీష్ కుమార్, ఉపేంద్రచారి, మహేష్, నరసింహచారి, తదితరుల పాల్గొన్నారు.



## స్వచ్ఛత హి సేవ గొప్ప కార్యక్రమం

### - మల్లగారి బాగ్యలక్ష్మిశ్రీనివాస్



**బీబీనగర్: అక్టోబర్01, (మనం న్యూస్) :** స్వచ్ఛత హి సేవ గొప్ప కార్యక్రమం అని, అందరూ పాల్గొంటే అద్భుతమైన మార్పును తీసుకురావచ్చని బీబీనగర్ సర్పంచ్ మల్లగారి బాగ్యలక్ష్మిశ్రీనివాస్ అన్నారు. ఆదివారం స్థానికంగా మల్లగారి బాగ్యలక్ష్మిశ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రమదాన కార్యక్రమంలో బాగంగా ఎంపీడీఓ శ్రీవాణి, ఎంపీఓ స్వాతి పాల్గొని జాతీయ రహదారి పరిసరాలలో ఉన్న చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో పాల్గొని తమ విధిగా తమ పరిసర ప్రాంతాల్లో ఉన్న చెత్త చెదారం తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహమ్మద్ దస్తగిరి వార్డు సభ్యులు బెండ ప్రవీణ్, సామల వేణు, టంటం రాఘవేందర్, నెల్లుట్ల ప్రశాంతిశ్రీశైలం, పంచాయతీ కార్యదర్శి ఇంద్రసేనా రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు అంజనేయ శర్మ , వీబీకే లు, మహిళ సంఘాల సభ్యులు, స్థానిక యువకులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా బాధితుడు కుటుంబానికి 35,500 సహాయం..ఎమ్మెల్యే భాస్కరరావు



**మాడుగులపల్లి, అక్టోబర్ 1 (మనం న్యూస్ ) :** మాడుగుల పల్లి మండల పరిధిలోని కల్వలపాలెం గ్రామానికి చెందిన కొమ్మనబోయిన అనిత %ు/శీ% నాగరాజు కు అనారోగ్య కారణంగా ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్య చికిత్స నిమిత్తం హాస్పిటల్లో ఐన ఖర్చులకు స్థానిక ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 35500 రూపాయల చెక్కును మంజూరి చేయించడం జరిగింది. ఆమె భర్త కొమ్మనబోయిన నాగరాజు కు చెక్కును అందించడం జరిగింది.ఈ సందర్భంగా మండల ఎంపీపీ గౌరవ సలహాదారు పోకల రాజు మాట్లాడుతూ మండలంలో ఎవరైనా ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న వారు వైద్య ఖర్చులకు ఐన బిల్లులను తీసుకువస్తే సీఎం రిలీఫ్ ఫండ్ కు ధరకాస్తు చేయిస్తామని అన్నారు.ఈ చెక్కు మంజూరి కొరకు సహకరించిన స్థానిక ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యే సీఎం కెసిఆర్ కు ఆ కుటుంబం ధన్యవాదములు తెలిపినారు.ఈ కార్యక్రమం లో ఎంపీపీ గౌరవ సలహాదారు పోకల రాజు,సీనియర్ నాయకులు పొనుగోటి చొక్కరావు,గ్రామ సర్పంచ్ గడ్డమిది సైదులు,బి ఆర్ యస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కేసాని పూర్ణయ్య, వార్డు సభ్యులు నాంపల్లి గిరి,దాసరి వెంకన్న,కేసాని రంగారావు,చిట్యాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మనం మోత్కూర్ :** మోత్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2004-2005 ఎస్ ఎస్ బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మోత్కూర్ లోని శ్రీ ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగింది ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు తమకు విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించుకున్నారు ఆనాడు ఉపాధ్యాయుల దండన, అలనాటి జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ క్రమశిక్షణలతో కూడిన విద్య చెప్పడం వల్ల తాము ఉన్నత స్థానాలకుచేరుకున్నామని పలువురు విద్యార్థులు ఈ సందర్భంగా తమ ఉపాధ్యాయులతో తమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారుఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రధాని మోడీ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలి

- గవర్నర్ ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారు
- కెసిఆర్ నాయకత్వంలోనే తెలంగాణ అభివృద్ధి
- విలేకరుల సమావేశంలో శాసనమండలి చైర్మన్ సుఖేందర్ రెడ్డి



**నల్గొండ, అక్టోబర్ 1 (మనం ప్రతినిధి ) :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని శాసనమండలి చైర్మన్ గుతసుపేందర్ రెడ్డి కోరారు. ఆదివారం పట్టణంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ప్రధానమంత్రి మోడీ గారు ఇవ్వాళ పాలమూరు జిల్లాకు వస్తున్నారు. వచ్చిన ప్రతి సారి మొండి చెయ్యి ఇచ్చి పోతారన్నారు. ప్రధాన మంత్రి మోడీ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వరు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరి ఇవ్వరు. మిషన్ కాకతీయ,మిషన్ భగీరథ పథకం కోసం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఎంత సేపు తెలంగాణ పై అక్కసు వెళ్లగక్కుతు ఉన్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి అదనంగా ఒక్క రూపాయి కూడా ఇవ్వడం లేదు. ప్రధాన మంత్రి మోదీ పర్యటన వల్ల తెలంగాణకు ఒరగేది ఏం లేదు అన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలిఅని డిమాండ్ చేశారు. గవర్నర్ గారు ఏవేవో మాట్లాడుతున్నారు. ఆరోపణలు చేస్తున్నారు. గవర్నర్ గారిపై ఎవ్వరు రాళ్లు వేయడం లేదు.ఆమె మాత్రం ఆవేదన పడుతున్నారు. గవర్నర్ గారు ఆవేదన ఏంటో అర్థం కావడం లేదన్నారు.ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో నల్గొండ జిల్లాలో ఊహించని విధంగా అభివృద్ధి జరిగింది. రేపు నల్గొండలో పర్యటిస్తున్నారు. .నల్గొండలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి గారు నల్గొండ ను అందంగా అభివృద్ధి చేస్తున్నారన్నారు.అందమైన జిల్లా కేంద్రముగా నల్గొండ పట్టణం మారింది.కెసీఆర్ గారు , కేటీఆర్ గారి కృషి వల్లనే అభివృద్ధి జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ వాళ్ళకు మతి భ్రమించింది. పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి కూడా మతి భ్రమించింది అన్నారు.

# బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో విస్తారక్ ప్రవాస్ యోజన



**ఆత్మకూర్(ఎం), అక్టోబర్ 1 (మనం న్యూస్) :** భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు తడిసిన మల్లారెడ్డి గారి అధ్యక్షతన ఎంఎన్ఆర్ గార్డెన్స్ లో మండల విస్తారక్ ప్రవాస్ యోజన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు ప్రవాస్ యోజన విస్తారక్ వేముల అశోక్ పాల్గొని మాట్లాడుతూ మండలంలోని అన్ని శక్తి కేంద్రం ఇన్చార్జులు, అన్ని గ్రామాల బూత్ అధ్యక్షులు, మరియు బూత్ సభ్యులు మండల నాయకులు అందరూ కలిసికట్టుగా పార్టీ బలోపేతానికి మరియు వచ్చే ఎన్నికల్లో గెలుపు దిశగా పని చేయాలని కోరారు. మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలన్నీ ప్రతి ఒక్కరికి చేరేలా అందరూ పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొట్టు అబ్బయ్య , మండల ప్రధాన కార్యదర్శి కళ్ళెం రవీందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు కాశీనాథ్, శోభన్ బాబు, జిల్లా నాయకులు బొబ్బిలి ఇంద్రరెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు సత్యనారాయణ, బీజేవైఎం నాయకులు దయ్యాల కుమార్, మండల ఉపాధ్యక్షులు నాగం సత్తిరెడ్డి, నాగం శేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఏదుల మల్లారెడ్డి, మండల పార్టీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు బండి ఉప్పలయ్య, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు ఎడ్ల అనిత సత్తి రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు పిక్క పరుశురాం, మండల కార్యవర్గం, మరియు శక్తి కేంద్ర ఇన్చార్జులు, ఆత్మకూరు మండలంలోని అన్ని గ్రామాల బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు గ్రామ పంచాయతీలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలు



**ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 2 (మనం న్యూస్):** గాంధీ జయంతి సందర్భంగా ఆత్మకూరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒక గంట శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జన్నాయికోడే నగేష్, ఎంపిడిఓ యాదగిరి, ఎంపీఓ పద్మావతి, కార్యదర్శి ఆనంద్ కుమార్, మాజీ సర్పంచ్ యాస లక్ష్మారెడ్డి, వార్డు సభ్యులు బొబ్బల అంజి రెడ్డి, బండారు సత్యనారాయణ, కోరే మల్లేశం, ఏపీఎం పక్కీరయ్య, బిల్ కలెక్టర్ సుదర్శన్, సీసీ వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు తుమ్మల నర్సి రెడ్డి, ఎద్దు వెంకటేశ్వర్లు, విబికెలు నర్సింహా, శ్యామల, స్వప్న, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 18వ రోజు మోకాళ్లపై నిలబడి నిరసన



**నాంపల్లి :** నాంపల్లి మండలంలో అంబేద్కర్ విగ్రహం వద్ద జరుగుతున్న రెవిన్యూ డివిజన్ చేయాలని రిలే నిరాహార దీక్షలు 18వ రోజు మోకాళ్లపై నిలబడి నిరసన తెలుపుతున్న ప్రజాసంఘాల అఖిలపక్షాల నాయకులు ఎన్ని ఇబ్బందులు వచ్చినా నాంపల్లి మండలాన్ని చండూరులో కలపొద్దు అని నాంపల్లి మండలాన్ని రెవెన్యూ డివిజన్ చేయాలని డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని బస్ డిపో ఏర్పాటు చేయాలని ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు లిఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి డోలు దెబ్బ మండల అధ్యక్షుడు పన్నాల మల్లయ్య అమరవీరుల ఆశయాల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోరే సాయిరాం, బిరుదోజు సుదర్శన చారి, ఎండి ఖాదర్ భాయ్, వెంకట్ రెడ్డి, సైదులు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికై కృషి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు



**బీబీనగర్: అక్టోబర్ 01,(మనం న్యూస్) :** నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని మక్తానంతారం, వెంకిర్యాల, పడమటి సోమారం, పల్లెగూడెం, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పట్ల పరిశుభ్రత పాటించాలి

– అదనపు కలెక్టర్ వీరారెడ్డి



**భువనగిరి, అక్టోబర్ 1 (మనం న్యూస్):** తమ ఇంటితో పాటు పరిసరాల పట్ల కూడా పరిశుభ్రత పాటించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి ప్రజలనుకోరారు. స్వచ్చతా హి సేవా కార్యక్రమాలలో భాగంగా ఆదివారం నాడు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో భువనగిరి కోట వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యంగా అతిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, ప్రజలు ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉండొచ్చని, ఎలాంటి వ్యాధులకు ఆస్కారం ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ ఎ.ఆంజనేయులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత నర్రా రవికుమార్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అడిషనల్ డైరెక్టర్ జాన్ శ్యాంసన్, రాష్ట్ర టూరిజం శాఖ జనరల్ మేనేజర్ మందడి ఉపేందర్రెడ్డి, భువనగిరి మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, జిల్లా యువజన అధికారి ధనుంజయ్, వివేరా హొటల్ యజమాని వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా రైతుబంధు సమితి సభ్యులను సన్మానించిన మాజీ మార్కెట్ చైర్మన్ మహేంద్ర నాథ్



**మనం మోత్కూర్ :** జిల్లా రైతు బంధు సమితి సభ్యులుగా బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు జంగ శ్రీను, దబ్బటి శైలజ,ను నూతనంగా నియమించిన సందర్భంగా ఆదివారం మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్ర నాథ్, జంగ శీను, దబ్బటి శైలజలను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానం చేసి, శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ మెంబర్ దాసరి తిరుమలేష్, బి ఆర్ ఎస్ జిల్లా యువజన నాయకులు కూరెళ్ల పరమేష్. మోత్కూర్ మున్సిపాలిటీ అధికార ప్రతినిధి మెంట నాగేష్, అవిశెట్టి స్వామి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గారు చింతపల్లి మండలంలో సుడిగాలి పర్యటన

**-రూ.10.37కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం**
**గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి**
**-గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి**
**-రైతులకు నిరంతరం కరెంట్ అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ గారిది**
**-రైతు బంధు,రైతు బీమా పథకాలు దేశానికి ఆదర్శ**
**-తొమ్మిది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి**
**- దేవరకొండ ఎమ్మెల్యే, నల్గొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రవీంద్ర కుమార్**



**చింతపల్లి అక్టోబర్ 1 (మనం న్యూస్):** గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని దేవరకొండ శాసన సభ్యులు, నల్గొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.ఆదివారం చింతపల్లి మండలం పలు గ్రామాల్లో రూ.10.37కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ శంకుస్థాపన,ప్రారంభోత్సవం చేశారు.పొల్లెపల్లిరాంనగర్ లో రూ.20లక్షల సీసీ రోడ్డు పనులకు,ప్రశాంత్ పూరి తాండలో రూ.20లక్షల గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం చేసిన ప్రారంభోత్సవం,మాదనపురం గ్రామంలో రూ.10లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన,పాలెంతాండలో రూ.రూ.22లక్షల అభివృద్ధి పనులకు,చాకలిశేరిపల్లి గ్రామంలో రూ.32.60లక్షల అభివృద్ధి పనులకు, తకళ్లపల్లి గ్రామంలో రూ.15లక్షల అభివృద్ధి పనులకు, తొట్టిగడ్డ తాండలో రూ.20లక్షల అభివృద్ధి పనులకు,యం.మల్లెపల్లి గ్రామంలో రూ.52.60లక్షల అభివృద్ధి పనులకు ,కిస్తారాయినిపల్లి గ్రామంలో రూ.65.99లక్షల అభివృద్ధి పనులకు,కూర్మంపల్లి గ్రామంలో రూ.39.59లక్షల అభివృద్ధి పనులకు, వర్కల గ్రామంలో రూ.20లక్షల అభివృద్ధి పనులకు, హరిజనపురం గ్రామంలో రూ.75.97లక్షల అభివృద్ధి పనులకు, గడియగౌరారం గ్రామంలో రూ.59లక్షల అభివృద్ధి పనులకు,నరసలల్లి గ్రామంలో రూ.1.97కోట్లతో చేపడుతున్న పడుతున్న బిటిరోడ్డు పనులకు శంకుస్థాపన, తిరుమలపురం గ్రామంలో రూ.42లక్షల అభివృద్ధి పనులకు, ఉప్పరపల్లి గ్రామంలో రూ.40లక్షల అభివృద్ధి పనులకు,నెల్వలపల్లి గ్రామంలో రూ.2కోట్ల అభివృద్ధి పనులకు, తిరేడు గ్రామంలో రూ.20లక్షల అభివృద్ధి పనులకు, దెన్య తండాలో రూ.45లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన,ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా గ్రామలలో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గారికి ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....తెలంగాణలో అన్ని వర్గాలకు మంచి చేయడమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి వర్గాన్ని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటున్నది బిఆర్ఎస్ ప్రభుత్వం అని ఆయన తెలిపారు.దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి కార్యక్రమాలు ఇవాళ తెలంగాణలో జరుగుతున్నది అని ఆయన పేర్కొన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారాయని అన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందజేస్తున్న రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్ పథకాల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించాలని కార్యకర్తలను కోరారు. అంతేగాకుండా, గ్రామాల్లో నిర్మిస్తున్న వైకుంఠ ధామాలు, పల్లె ప్రకృతి వనాలు, సీసీ రోడ్ల నిర్మాణం, చెత్త సేకరణ కోసం ట్రాక్టర్లను ప్రభుత్వం అందజేస్తున్నదని చైతన్యపర్చాలని కోరారు. ప్రతీ గ్రామంలో రైతులను విజ్ఞానవంతులుగా చేసేందుకు రైతు వేదికలను ప్రభుత్వం నిర్మించిందని చెప్పాలని కోరారు. పేదింటి అడబిడ్డల పెండ్లి కోసం కల్యాలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా ప్రభుత్వం రూ.1,00,116 ఆర్థిక సాయం అందజేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలను పెంచేందుకు కేసీఆర్ కిట్స్ అందజేస్తున్నదని అన్నారు. ప్రతీ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపర్చి మౌళికవసతుల కల్పనకు పెద్దపీట వేస్తోందని అన్నారు. నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తున్నదని అన్నారు.సీఎం కేసీఆర్ వచ్చాక ఆసరా పెన్షన్లు, నిరంతర ఉచిత కరెంటు, ఆడపిల్ల పెళ్లికి ఆర్థిక సాయం అందించడం జరుగుతుంది అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలాల ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ విఘ్నేశ్వరుని నిమజ్జన పూజలు



**ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 1 (మనం న్యూస్):** ఆత్మకూరు ఎం మండల గణనాథుని నిమజ్జన శోభ యాత్ర వేడుకల సందర్భంగా ఆదివారం ఆత్మకూరు గ్రామ శ్రీరామ లింగేశ్వర స్వామి దేవాలయంలో నవరాత్రులు జరుపుకున్న విగ్నేశ్వరుని నిమజ్జన శోభ యాత్ర వేడుకలలో భాగంగా గణనాథుని పూజలలో స్థానిక ఎంపీటీసీ యాస కవిత ఇంద్రా రెడ్డి, దేవాలయ చైర్మన్ పొన్నగాని జహంగీర్ గౌడ్, మాజీ సర్పంచ్ బీసు చందర్ ధనలక్ష్మి గౌడ్, నాయకులు కోరే భిక్షపతి, నాతి రాజు, లోడి వెంకటయ్య, ఎలగందుల శ్రీను, రంగ శ్రీను, కోరే మల్లేశం, మక్తాల హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## రాఘవాపురంలో రూ. 2.50 లక్షలకు లడ్డూ వేలం పాట దక్కించుకున్న బండారి ఆనంద్ గౌడ్



**బీబీనగర్:** మండలంలోని రాఘవపురం గ్రామంలో రాజీవ్ గాంధీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఘననాథుడి వద్ద శనివారం రాత్రి లడ్డూ వేలం పాట కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామానికి చెందిన బండారు ఆనంద్ గౌడ్ రూ. 2.50 లక్షలకు లడ్డును దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్రమైన వినాయకుడి లడ్డు తనకు దక్కడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఘననాథుడి నిమజ్జన శోభ యాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గోళి పింగల్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సందిగారి బస్వయ్య, సర్పంచులు ఫోరం మండల అధ్యక్షుడు మంచాల రవికుమార్, యూత్ మాజీ అధ్యక్షుడు సుర్వి బసవరాజ్ గౌడ్, నాయకులు సుర్వి జంగయ్య గౌడ్, బండారు కిషోర్ గౌడ్, లింగం, బుయ్య సత్తయ్య, రాఘవేందర్, కిరణ్ భాను, విక్రమ్, సిద్ధార్థ్, భాస్కర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ పంచాయతీ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలి

## -పంచాయతీల అభివృద్ధిలో ఆపరేటర్ల కీలక పాత్ర

**అడవిదేవులపల్లి, అక్టోబర్ 1, (మనం న్యూస్ ):** రాష్ట్ర వ్యాప్తంగా పంచా యతీ రాజ్ శాఖలోని సాంకేతిక సమాచార వ్యవస్థలో పని చేస్తున్న ఈ- పంచాయతీ ఆపరేటర్లు సమ్మె బాట పట్టారు. సమస్యలను పరిష్కరించ డంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందనే పలువురి అభిప్రాయ%శీ%. దశాబ్దాల కాలంగా విధులు నిర్వహిస్తున్న వారికి ఉద్యోగ భద్రత లేకపోగా, కనీస వేతనం అమలు చేయకపోవడంతో శ్రమ దోపిడీకి గురవుతున్నారు. ఇంటర్నెట్ వ్యవస్థను వినియోగించుకొని గ్రామ పంచాయతీలను శక్తివంతంగా తయారు చేసి, పారదర్శకత, జవాబుదారి తనాన్ని పెంపొందించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ-పంచాయతీ కార్యక్రమాన్ని రూపొందించింది. ఇందులో భాగంగా ఇంటర్నెట్ ఆధారంగా గ్రామ పంచాయతీలలో ప్రజలకు అందిస్తున్న అన్ని రకాల సేవలను కంప్యూటరీకరించేందుకు రాష్ట్రంలో 2014-15 ఆర్థిక సంవత్సరంలో కార్యక్రమాన్ని ప్రారంభించింది.

**పంచాయతీల అభివృద్ధిలో ఆపరేటర్ల కీలక పాత్ర**

జిల్లా పరిధిలో పని చేస్తున్న డీపీఎం, కంప్యూటర్ ఆపరేటర్లు పంచాయతీల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఒక్కో ఈ-పంచా యతీ ఆపరేటర్ 10 పైనే గ్రామ పంచాయతీల పనులు చేపడు తున్నారు. ప్రభుత్వానికి అవసరమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు నివేదికల రూపంలో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా అందజేస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీలకు సంబంధించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలకు సంబంధించిన సమాచారం కంప్యూటరీకరిస్తుంటారు. పల్లె ప్రగతి, హరితహారం, జనన-మరణ ధ్రువీకరణ, భవన నిర్మాణం, ఆస్తి మార్పిడి, వ్యాపార లైసెన్సులు, ఆసరా పింఛన్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్లు, దళిత, బీసీబంధు, గృహలక్ష్మి పథకాలతోపాటు పంచాయతీ పనులు , అలాగే ఈ-గ్రామ్ స్వరాజ్, ప్లాన్ ప్లస్, పీఎఫ్ఎంఎస్, పంచాయతీల ఆదాయ-వ్యయాలను ఎప్పటికప్పుడు కంప్యూటరీ కరిస్తుంటారు. పంచాయతీ కార్యదర్శులు చేసే పనులన్నింటినీ ప్రభుత్వ వెబ్‌సైట్లలో నమోదు చేస్తూ పంచాయతీరాజ్ వ్యవస్థలో కీలకపాత్ర భూమిక పోషిస్తున్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థలో పై అధికారుల సూచనల మేరకు రాత్రి, పగలు తేడా లేకుండా తొమ్మిది సంవత్సరాలుగా వెట్టి చాకిరీ చేస్తున్న ఈ- పంచాయతీ ఆపరేటర్లను ప్రభుత్వం చిన్న చూపు చూడటం శోచనీయం.

**డిమాండ్లు ఇవీ...**

సమస్యలను పరిష్కరించాలని ఈ పంచాయతీ ఆపరేటర్లు ఉద్యోగులు నల్గొండ జిల్లా కేంద్రం లో కలెక్టరేట్ కార్యాలయం ముందు శుక్రవారం సమ్మెకు దిగారు.

- జిల్లా స్థాయిలో పని చేస్తున్న జిల్లా ప్రాజెక్టు మేనేజర్లకు పే స్కేల్ అమలుచేసి, ఉద్యోగ భద్రత కల్పించాలి.
- ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు జూనియర్ అసిస్టెంట్ పే స్కేల్ అమలు చేయాలి.
- మహిళా ఉద్యోగులందరికీ వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు కల్పించాలి.
-ఉద్యోగులందరికీ ఆరోగ్య బీమా కల్పించాలి.
-ఉద్యోగుల్లో ఎవరైనా మరణిస్తే వారి కటుంబంలో ఒకరికి కారుణ్య నియామకం కింద ఉద్యోగవకాశం కల్పించాలి.
-రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కల్పించే అన్ని వసతులు వర్తింపజేయాలనే డిమాండ్లు ఉన్నాయి.



**నల్గొండ కలెక్టరేట్ న0దు ధర్నా**

ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని జిల్లా కేంద్రంలో కలెక్టరెట్ కార్యాలయం ముందు మూడు రోజుల నుఉడి శాంతియుత సమ్మెను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సందీప్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి చాలీచాలని జీతాలతో ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనం అమలు చేయడం లేదని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ట్రెజరీ ద్వారా జీతాలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించి, ఈఎస్, ఐపిఎఫ్ సౌకర్యాలు అమలు చేయాలని సమస్య పరిష్కారం అయ్యేవరకు శాంతియుత సమ్మెను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలోజిల్లా ప్రాజెక్టు మేనేజర్ (%ఖూవీ%)గంగాధర్,జిల్లాలోని ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు